తజికిస్తాన్‌లోని దుషాంబేలో ఎస్‌సిఒ జరిగిన ప్రభుత్వాధినేతల మండలి సమావేశంలో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు

2026 అక్టోబర్, 20న తజికిస్తాన్‌లోని దుషాంబేలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) ప్రభుత్వాధినేతల మండలి (సిహెచ్‌జి) 25వ సమావేశంలో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించారు.

2. సమావేశంలో ప్రసంగిస్తూ, వాణిజ్యం, పెట్టుబడులు, అనుసంధానం, ఆవిష్కరణలు, ప్రజల మధ్య పరస్పర మార్పిడులు వంటి పరస్పర ఆసక్తి గల రంగాల్లో ఎస్‌సిఒ సభ్య దేశాల మధ్య ఆచరణాత్మక సహకారాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాముఖ్యతను రక్షణ మంత్రి నొక్కిచెప్పారు.

3. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో, అన్ని వ్యక్తీకరణల్లో ఎదుర్కోవడంలో భారతదేశం తన దృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటించిన రక్షణ మంత్రి, ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు సమిష్టి కృషి అవసరమని నొక్కిచెప్పారు. ప్రాంతీయ సహకారం పరస్పర గౌరవం, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, పరస్పర ప్రయోజనం అనే సూత్రాలకు అనుగుణంగా సాగాలని ఆయన నొక్కిచెప్పారు.

4. ఈ సమావేశంలో ఎస్‌సిఒ సభ్య దేశాల మధ్య బహుపాక్షిక ఆర్థిక, వాణిజ్య సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించారు. అలాగే రవాణా, ఆర్థిక రంగం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనుసంధానాన్ని పెంపొందించే చర్యలపై చర్చించారు.

5. ప్రభుత్వాధినేతల మండలి 25వ సమావేశం సంయుక్త ప్రకటనను ప్రతినిధి బృందాల అధిపతులు ఆమోదించారు. ఇందులో 2027 సంవత్సరానికి సంబంధించిన ఎస్‌సిఒ బడ్జెట్, సంబంధిత ఆర్థిక,

పరిపాలనా నిర్ణయాలు, అలాగే 2026–2030 కాలానికి సంబంధించిన పిఎంటిఇసి కార్యాచరణ ప్రణాళిక ఉన్నాయి.

6. ఎస్‌సిఒ ప్రభుత్వాధినేతల మండలి (సిహెచ్‌జి) అనేది సభ్య దేశాల మధ్య ఆర్థిక, ఇతర ఆచరణాత్మక రంగాల్లో సహకారాన్ని ప్రోత్సహించేందుకు బాధ్యత వహించే సంస్థలోని ఒక ముఖ్యమైన యంత్రాంగం. భారతదేశం 2017 నుంచి ఎస్‌సిఒలో పూర్తి స్థాయి సభ్యదేశంగా కొనసాగుతోంది. అలాగే, ఈ సంస్థకు చెందిన వివిధ యంత్రాంగాల్లో చురుకుగా పాల్గొంటోంది.

దుషాంబే

20 అక్టోబర్, 2026